చెస్ టోర్నీలో కడప క్రీడాకారుల ప్రతిభ

కడప : నెల్లూరు నగరంలో ఆర్యవైశ్య బులియన్ మర్చంట్ కల్యాణ మండపంలో జరిగిన ఇండియన్ ఓపెన్ ప్రైజ్ మనీ చెస్ టోర్నమెంట్ కడప నగరానికి చెందిన చెస్ క్రీడాకారులు బహుమతులు సాధించారు. అండర్-7 సెవెన్ బాలికల విభాగంలో అమీనా జాతీయ స్థాయిలో రెండవ స్థానం, అండర్ - 19 బాలికల షణ్ముఖ కశ్వి ద్వితీయ స్థానంలో, లక్ష్మీ మనశ్రీ 3వ స్థానంలో నిలిచారు. బెస్ట్ కడప ప్లేయర్స్ ఆఫ్ ది టోర్నమెంట్ విభాగంలో అనీస్ దర్బార్ మొదటి స్థానం, ప్రదీప్ చంద్రారెడ్డి రెండవ స్థానం, ప్రణవ్ రెడ్డి మూడవ స్థానం, అభిరాం రెడ్డి నాలుగవ స్థానం, జతిన్ కుమార్ ఐదవ స్థానం సాధించారు. గుణవర్ధన్ మూడు పాయింట్లు, లలిత్ అక్షయ్ పాయింట్లు, టాలిన్ కుమార్ మూడు పాయింట్లు సాధించి రాణించారు. టోర్నమెంట్లో జాతీయ సాయిలో పలు రాష్ట్రాల నుండి 200 మంది చస్ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ఇంటర్నేషనల్ మాస్టర్స్ ఫీడె మాస్టర్స్ రేటెడ్ క్రీడాకారులు కూడా ఉన్నారు.

వేంపల్లెలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

ఆగని పోరు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ కడప జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల్లో, శిబిరాల వద్ద తమ డిమాండ్లు పరిష్కరించేలా జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

క్రిస్మస్ ప్రార్థనలతో అంగన్వాడీల నిరసన
14వ రోజు కొనసాగిన సమ్మె

కడప అర్బన్ : '14 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోవా జగనన్న, పండగ మీకు, పస్తులు మాకా,' అని అంగన్వాడీలు నినాదాలు చేశారు. ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలని ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్నామని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి అన్నారు. సోమవారం అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ ఎదుట సమ్మె కొనసాగించారు. రూరల్ ప్రాజెక్టు ఎదుట ఏసుక్రీస్తు చిత్రపటం ఎదుట ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, లక్ష్మీదేవి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు మాట్లాడుతూ అంగన్వాడీలపట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని ముఖ్యమంత్రి 14 రోజులుగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వ స్పందిస్తావని ఆశగా ఎదురుచూసిన అంగన్వాడీ అక్కాజెల్లమ్మకు క్రిస్మస్ పండగలో కూడా నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం అమలు జరపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ రూ. 5 లక్షలు ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా ప్రమోట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు సావిత్రి, నాగ లక్ష్మి, పద్మ, కృష్ణ వేణి పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** అంబేద్కర్ భవనం ఎదురుగా ఉన్న సిఎస్ఐ చర్చిలో సిఐటియు ఆధ్వర్యంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, మినీ అంగన్వాడీలు ముఖ్యమంత్రి మంచి బుద్ధి కల్గించి తమ సమస్యలు పరిష్కరించేలా చూడాలని కిస్మస్ సందర్భంగా ఏసుప్రభు, మరియమ్మ ను వేడుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. భైరవప్రసాదు, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ పోరుమామిళ్ల మండలనాయకులు బొజ్జా చిన్నయ్య, ప్రాజెక్టు అధ్యక్షురాలు వినోద దేవి, అంగన్వాడీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దస్తగిరిమ్మ, రేణుకాదేవి, జ్యోతి,సుధా,వాణీ, లీలావతి, నారాయణమ్మ, స్వాతి, రమాదేవి సిఐటియు మండల నాయకులు అంగన్వాడీ టీచర్లు వర్కర్లు మినీ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు **చాపాడు :** స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. దీక్షలో భాగంగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి జగన్ మనసు ఏసుక్రీస్తు మార్చాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజాత మాట్లాడుతూ రెండు వారాలుగా తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని శాంతియుతంగా దీక్షలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అంగన్వాడి సేవలను బలవంతంగా సచివాలయ సిబ్బందితో చేయించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అన్నారు. **వేంపల్లె :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె ఆపేది లేదని అంగన్వాడీ సంఘాల నాయకురాలు సరస్వతి, శైలజా పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ మహిళాలు సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 రోజుల నుంచి అంగన్వాడీ మహిళలు రోడ్డుపైకి వచ్చి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కనకరించక పోవడం దురదృష్టకరం అన్నారు. కడప జిల్లా పర్యటనకు వచ్చినా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయకపోవడం శోచనీయం అన్నారు. సమస్యలు పరిష్కారం చేయక పోతే సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. సమ్మె కార్యక్రమంలో వేంపల్లె, చక్రాయపేట, వేముల మండలాల్లోని అంగన్వాడీ మహిళాలు పాల్గొన్నారు. **మైదుకూరు :** అంగన్వాడి సమ్మె సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతున్న అంగన్వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. అంగనాడీలను పోలీసులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి జి. శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఎంకు వినతి పత్రం ఇచ్చేందుకు సమారు 80 మంది అంగన్వాడీలు స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్దకు వెళ్తే వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, రెబ్బ నరసింహులు, అంగన్వాడీ యూనియన్ లీడర్స్ ధనలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, చెన్నమ్మ, లక్ష్మీదేవి, శ్యామల, సాయి లక్ష్మి, గంగాదేవి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : ఆరోగ్య మాత విగ్రహం వద్ద ప్రార్థనలు చేస్తున్న అంగన్వాడీలు

కడప నగరంలో ఏసుక్రీస్తు చిత్ర పటం వద్ద ప్రార్థనలు చేస్తున్న అంగన్వాడీలు

చర్చిలో ప్రార్థనలు చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

క్రిస్మస్ వేడుకల్లో సిఎం జగన్

ప్రజాశక్తి - పులివెందులటౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఉదయం 8:45 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందులకు చేరుకొని పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో 9.30 గంటల నుండి 11 గంటల వరకు తల్లి వైయస్ విజయలక్ష్మి , సతీమణి వై.ఎస్. భారతి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వైఎస్ విజయమ్మ కేక్ కట్ చేసి జగన్‌కు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్యం వైపు నడవాలని , కరుణామయుని ఆశీస్సులు అందరికీ అందాల అన్నారు . కార్యక్రమంలో ముఖ్యమంత్రి సతీమణి వై.ఎస్. భారతి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూల సురేష్, కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్ అవినాష్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, వైఎస్ ప్రకాష్ రెడ్డి, వై.ఎస్ మనోహర్ రెడ్డి , పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ప్రజాప్రతినిధులు , చర్చి పాస్టర్లు పాల్గొన్నారు. **నూతన వధు వరులకు ఆశీర్వాదం..** మైదుకూరు జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీనా కుమారుడి వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

తల్లి విజయమ్మతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ముఖ్యమంత్రి

సిఎంకు ఘనంగా వీడ్కోలు

మూడు రోజుల పర్యటనలో భాగంగా చివరి రోజు సోమవారం ఉదయం సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు ముగించుకుని ఉదయం 11.15 గంటలకు బాకరాపురం హెలిప్యాడ్ చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కడ స్థానిక నాయకులతో మాట్లాడి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మున్సిల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వై.ఎస్? మనోహర్‌రెడ్డి, పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్, ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులకు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.

'మొగమూరు'కు మోక్షం లభించేనా?

- రూ.256 కోట్లతో ప్రతిపాదనలు
- ఐదు వేల క్యూసెక్కులకు పెంపు
- 35 వేల ఎకరాలకు సాగునీరు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2లోని ప్యాకేజీ-1 కాల్వ పనుల పురోగతికి ప్రధాన అడ్డంకిగా మారిన మొగమూరు అక్విడక్టు నిర్మాణ పనులకు మోక్షమెప్పుడో తెలియడం లేదు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 300 మీటర్ల పొడవు కలిగిన పనులకు రూ.29 కోట్లతో ప్రతిపాదనలు అందజేసిన సంగతి తెలిసిందే. కరోనా విజృంభణ నేపథ్యంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మొగమూరు అక్టిడక్ట్ నిర్మాణ పనులపై హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. హైపవర్ కమిటీ మొగమూరుకు సంబంధించిన పౌండేషన్లను తనిఖీ చేసి, సిఇసిడిఒ డ్రాయింగ్ అప్రూవ్ తీసుకుని నిర్మాణ పనులు చేపట్టాలని సిఫారసు చేసింది. సిఇసిడిఒ ఇంజినీరింగ్ విభాగం డ్రాయింగ్ నివేదికను సైతం అందజేసింది. మొగమూరు అక్విడక్ట్ నిర్మాణాన్ని 1,100 మీటర్లు పొడువు, 3,000 నుంచి 5,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం, 2,000 క్యూసెక్కుల డిశ్చార్జి సామర్థ్యంతో కూడిన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వం ఫేజ్-2లోని ప్యాకేజీ-1 41.535 కి.మీ దగ్గర నుంచి రెండవ ప్యాకేజీలో కొంతమేర 1,100 మీటర్ల మేర అక్విడక్ట్ నిర్మాణాన్ని చేపట్టాలని ఆదేశించింది. ఎస్టిమేషన్ ప్రతిపాదనలు అందజేయాలని కోరింది. జిల్లా నీటిపారుదల శాఖ ఇంజినీర్లు రూ.256 కోట్లతో కూడిన రివైజ్డ్ ప్రతిపాదనలు అందజేసింది. ప్రభుత్వ ఆమోదం అనంతరం సాంకేతిక, పరిపాలనాపరమైన అనుతులు లభించిన వెంటనే టెండర్లు పిలిచేందుకు సిద్ధమైంది. 2024 సార్వత్రిక ఎన్నికలు తరుముకొచ్చిన నేపథ్యంలో అక్విడక్ట్ నిర్మాణ పనుల ప్రక్రియ పురోగతిపై సందేహాలు నెలకొనడం ఆందోళన నెలకొంది. ఏదేమైనా జిఎన్ఎస్ఎస్ పనుల పురోగతికి ప్రధాన అడ్డంకిగా మారిన మొగమూరు అక్విడక్ట్ నిర్మాణ పనుల్ని పూర్తి చేసి 56 కిలోమీటరు వద్ద కలిపితే ఆశించిన ఫలితం లభించే అవకాశం ఉంది. ఫలితంగా మొగమూరు నుంచి పాపాఘ్ని మీదుగా అలవలపాడు తదితర చెరువులు సహా మిగిలిన జిఎన్ఎస్ఎస్ ప్యాకేజీలకు నీటిని అందించే అవకాశం ఉంది. లేనిపక్షంలో దిగువ ప్రాంతంలోని 35 వేల ఎకరాలకు సాగునీరు అందడం ప్రశ్నార్థకంగా మారనుంది.

రూ.256 కోట్లతో ప్రతిపాదనలు

మొగమూరు అక్విడక్ట్ నిర్మాణ పనులకు రూ.256 కోట్లతో కూడిన ప్రతిపాదనలు అందజేశాం. ప్రభుత్వ ఆమోదం, సాంకేతిక, పాలనాపరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులు చేపడతాం.

- ఎం.మల్లికార్జునరెడ్డి, జిఎన్ఎస్ఎస్ ఎస్ఇ, కడప.

మూడు రోజుల పర్యటనలో ప్రజలకు ముప్పతిప్పలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల జిల్లా పర్యటనలో ప్రజలు ముప్పతిప్పలు పడ్డారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని, వీరనాల శివకుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లాకు ఒరిగింది శూన్యమని పేర్కొన్నారు. నగరంలో కూడళ్ల ప్రారంభోత్సవం కోసం ట్రాఫిక్ ఆంక్షలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. బస్సుల కోసం ప్రజల ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సంఘాల నాయకులకు ముందస్తు నోటీసులు, అరెస్టులతో నిర్భందాల నడుమ ముఖ్యమంత్రి పర్యటన సాగిందని తెలిపారు. కనీసం ప్రజా సమస్యలు వినడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రధానంగా కడప ఉక్కు పరిశ్రమ, జిల్లా అభివృద్ధి, అంగన్వాడి సమస్యల పై మాట్లాడకపోవడం దారుణమని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నిర్బంధాల నడుమ సాగిందని, ప్రజా సమస్యలు వినని పరిస్థితిలో పర్యటన పూర్తి చేశారని పేర్కొన్నారు.

బాలోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కడప అర్బన్

జనవరి 5, 6 తేదీల్లో నిర్వహించే బాలోత్సవం పిల్లల పండుగను జయప్రదం చేయాలని బాలోత్సవ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, కార్యదర్శి బి.లక్ష్మీ రాజా పిలుపునిచ్చారు. సోమవారం శ్రీ హాస్పిటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప బాలోత్సవం ఆధ్వర్యంలో పిల్లల పండుగ 28 అకాడమిక్ విభాగాలు, 14 సాంస్కృతిక విభాగాల్లో పిల్లల పండుగ నిర్వహిస్తున్నామని చెప్పారు. పోటీలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపాలిటీ, ప్రయివేట్, కార్పొరేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనటానికి అవకాశం ఉందన్నారు. కడప బాలోత్సవం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసుకోవడం కోసం 42 రకాల యాక్టివిటీస్‌లో పాల్గొనడానికి అవకాశం కల్పించామన్నారు. పోటీలలో పాల్గొనదలుచుకున్న పాఠశాల విద్యార్థులు ఈనెల 31 నాటికి దరఖాస్తులు నమోదు చేసుకోవాలన్నారు. పోటీలు మూడు విభాగాలలో ఉంటాయన్నారు. మొదటి విభాగం సబ్ జూనియర్స్, రెండు, మూడు, నాలుగు తరగతులు రెండవ విభాగం జూనియర్స్ ఐదు, ఆరు ఏడు తరగతులు మూడవ విభాగం, సీనియర్స్ ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులు పాల్గొనటానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులు ఈనెల 31లోపు మూడు విభాగాలలో పాల్గొని విద్యార్థులు వారి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు Kadapa baalotsavam@gmail.com పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8121939351, 9182796052లలో సంప్రదించాలని చెప్పారు. సమావేశంలో కడప బాలోత్సవం కమిటీ సభ్యులు శివరాం పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఓబుల్‌రెడ్డి

ఒటిఎస్ పథకం అమలు చేయండి
- సిఎంకు ఆడిటర్ షరీఫ్‌ఖాన్ వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యాపారుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ఒటిఎస్ పథకం అమలు చేయాలని ఎపి ట్యాక్స్ ప్రాక్టిషనర్స్ అండ్ కన్సల్టెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్‌ఖాన్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. సోమవారం జిల్లా పర్యటనలో ఉన్న సిఎంకు షరీఫ్‌ఖాన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ మరికొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు వ్యాపా రస్తుల స్థితిగతులను పరిశీలించిన తరువాత ఒటిఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) పథకం తీసుకువచ్చారని సిఎంకు వివరించారు. ఎపిలో ఈ పథకం అమలు చేసినట్లయితే రాష్ట్ర చరిత్రలో వ్యాపార వర్గాలకు గొప్ప సహాయం చేసిన సిఎంగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. వ్యాపారుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ఒటిఎస్ పథకం అమలు చేయాలని కోరారు. ఈపథం అమలుగురించి వాణిజ్యపన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజాశంకర్‌కు నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్యవర్గాలు, ఆడిటర్స్‌ల ద్వారా నివేదికలు తెప్పించుకుని తమకు పంపించారని గుర్తు చేశారు. సహృదయంలో ఒటిఎస్ అమలు చేయాలని కోరారు.

సిఎంకు వినతి పత్రం అందజేస్తున్న షరీఫ్‌ఖాన్

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చైతన్య ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. కడప నియోజకవర్గ అభ్యర్థిగా తాను పోటీ చేస్తూ ఉన్నానని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మగవారికి లుంగీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, శ్రీధర్, ఎద్దుల శంకర్, బాలకృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాధవిరెడ్డి

కలసపాడుకు ఎత్తిపోతలు

- రూ.16 కోట్ల పనులకు గ్రీన్‌సిగ్నల్
- 0.29 టిఎంసిలు తరలింపు
- ఆరు చెరువులకు సాగునీరు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

బ్రహ్మసాగర్ ఎడమ కాల్వ నుంచి కలసపాడు ఎగువ ప్రాంతాలకు నీటిని తరలించనున్నారు. కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు జిల్లా జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారులు రూ.16 కోట్లతో ఎత్తిపోతల పథకం పనులకు శ్రీకారం చుట్టారు. రెండు ఫేజ్‌ల్లో ఎత్తిపోతల పనుల ప్రాతిపదికన డిజైన్ చేశారు. మొదటి ఫేజ్ కింద రూ.9.50 కోట్లు, రెండవ ఫేజ్ కింద రూ.4 కోట్లతో పనుల్ని చేపట్టనున్నారు. ఇటీవల ప్రధాన పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచారు. ఈ నెల 22న టెండర్లు తెరిచే అవకాశం ఉంది. ఎత్తిపోతల పథకం పనితీరును ఓ సారి పరిశీలిస్తే బ్రహ్మసాగర్ ఎడమ కాల్వలోని 21 కి.మీ దగ్గర నుంచి ఎత్తిపోతల ద్వారా కలసపాడు మండలంలోని 90 మీటర్లు ఎగువ ప్రాంతాలకు 0.29 టిఎంసిల నీటిని తరలించనున్నారు. తనుకువాగు, నేలకుంట, తప్పిరెడ్డిపల్లి సహా మరో మూడు చెరువులకు సాగునీటిని తరలించనున్నారు. దశాబ్దాల తరబడి కలసపాడు మండల పరిధిలోనే బ్రహ్మసాగర్ ఎడమ కాల్వ వెళ్తు న్నప్పటికీ ఎగువ ప్రాంతంలోని సుమారు ఆరు గ్రామాలకు గుక్కెడు తాగు నీటిని నోచుకోవడం లేదు. ప్రతి ఏటా ఎగువ ప్రాంతాలకు చెందిన గ్రామీణులు తాగునీటి కోసం తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. తాగు నీటికి కటకట ఎదుర్కొంటున్న గ్రామాల్లో వ్యవసాయం కనుమరుగైన నేపథ్యంలో వలసలు తప్పడం లేదు. ఇటువంటి గ్రామీణులకు 2024 సార్వత్రిక ఎన్నికలు వరంలా మారాయనే చెప్పవచ్చు. ఇటువంటి పరిస్థితులను పలుమార్లు పరిశీలించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అభ్యర్థన మేరకు కలెక్టర్ స్పందించి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) నిధుల నుంచి రూ.16 కోట్లతో ఎత్తిపోతల పథకం పనులకు కేటాయించినట్లు సమాచారం. మరో రెండు, మూడు నెలల వ్యవధిలోనే సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో 15 రోజుల కిందట టెండర్లు పిలిచారు. ఏమేరకు కాంట్రాక్టర్లు ముం దుకు వస్తారు, ఎప్పటికి పూర్తి చేస్తారో వేచి చూడాలిమరి.

పద్మావతికి చెక్కు అందిస్తున్న ఆర్‌సిడిఎస్ సభ్యులు

శస్త్ర చికిత్సకు రూ.40 వేలు విరాళం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నగిరిగుట్టకు చెందిన నంద్యాల నారాయణరెడ్డికి శస్త్రచికిత్స నిమిత్తం అయ్యే ఖర్చుల కోసమని ఆయన భార్య పద్మావతికి ఎపి రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్‌సిడిఎస్) రూ.40వేల బ్యాంక్ చెక్కును అందజేసింది. విభిన్నప్రతిభావంతుల కమ్యూనిటీ భవనంలో ఆదివారం ఆర్‌సిడిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆర్‌పిరెడ్డి , అర్‌సిడిఎస్ నేషనల్ కన్వీనర్ ఒంటెద్దు రామలింగారెడ్డి నారాయణరెడ్డి ఆరోగ్యంపై ఆయన భార్యను అడిగితెలుసుకున్నారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ తన భర్త శస్త్రచికిత్సకు సహకరించిన ఆర్‌సిడిఎస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పులివెందుల ఆర్‌సిడిఎస్ సభ్యులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, చప్పిడి కృష్ణారెడ్డి, ముత్తుకూరు ప్రదీప కుమార్‌రెడ్డి, ముత్తుకూరు రవీంద్రారెడ్డి, సగిలి విజయ్‌కుమార్‌రెడ్డి, చప్పిడి జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎల్లయ్య

సిఎం పర్యటనలో ప్రజలకు తిప్పలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రోజుల జిల్లా పర్యటనలో ప్రజలు ముప్పుతిప్పలు పడ్డారని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు టి.ఎల్లయ్య తెలిపారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాలో మూడు రోజుల పర్యటన వల్ల ఒరిగిందేమీలేదన్నారు. ప్రధానంగా కడప ఉక్కు పరిశ్రమ, జిల్లా అభివృద్ధి, అంగన్వాడీ సమస్యలపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నిర్బంధాలు నడుమ సాగిందని తెలిపారు. ప్రజా సమస్యలు వినని పరిస్థితిలో పర్యటన సాగిందన్నారు. సమావేశంలో నాయకులు మహేష్, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకుల పాఠశాల

నేడు గురుకులం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా గురుకులం మంగళవారం ప్రారంభిస్తున్నట్లు ఎంపిపి సి.వీరనారాయణరెడ్డి తెలిపారు. వెయ్యి మంది విద్యార్థులు చదువుకునేలా రూ.21 కోట్లతో ఈ పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆంగ్లంలో చదువుకునే అవకాశం ఉందన్నారు. అధునాతన వసతులతో హాస్టల్, భోజనశాల, లైబ్రరీ, ఉపాధ్యాయుల క్వార్టర్స్ ఏర్పాటు చేశారన్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరుకానునట్లు తెలిపారు.

'పదవి నుంచి ఎలా తొలగిస్తారు?'

ప్రజాశక్తి- కడప అర్బన్

నగర మైనార్టీ సెల్ అధ్యక్షులుగా పనిచేస్తున్న తనను ఎలా తొలగిస్తారని టిడిపి నాయకులు ఇమ్రాన్ ప్రశ్నించారు. సోమవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో టిడిపి మైనార్టీ సెల్ నగర అధ్యక్షడు ఇమ్రాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప టిడిపి ఇన్‌ఛార్జి మాధవిరెడ్డికి పదవి నుంచి తొలగించే హక్కు లేదని పేర్కొన్నారు. టిడిపి మైనార్టీ సెల్ నగర అధ్యక్ష పదవి ఇచ్చింది రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చంనాయుడు అ న్నారు.తాను వేరే పార్టీకి ఏమైనా మద్దతు ఇచ్చానా అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తనను ఎందుకు తొలగించాలో చెప్పాల న్నారు. కనీసం పార్టీ నుంచి తొలగిస్తు న్నామని షోకాజ్ నోటీస్ అయిన ఇచ్చారా అని ప్రశ్నించారు. నాలుగున్నర సంవ త్సరాలుగా టిడిపికి ఎవరు పనిచేశారో అందరికీ తెలుసన్నారు. పార్టీ కోసం సొంత వ్యాపారాలు, పనులు వదు లుకున్నామని చెప్పారు. సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

In The Court of The VIII Addl.District Judge,Ananthapuramu
I.A. No.62/2023 in O.S. No.21/2023
Between :
Juturu Mallikarjuna Reddy and anothers
...Petitioners/Plaintiffs
V/S
Y.Narahari Murthy & 7orther
...Respondents/Defendants
Notice to Respondent No.7
To:
K.Lakshmidevi W/o Naga Setty, R/o D.No:6-214, NGO Colony, Kadapa District.

పై కనబరచిన I.A. No.62/2023 in O.S. No.21/2023 లో 6వ ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు వారు 04/01/2024 వ తేది ఉదయం 10:30 గంలకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఖుద్దున గాని వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మాణము చేయబడును.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
అల్లు నారాయణప్ప, అడ్వకేట్,
అనంతపురం, సెల్:9908616177

In The Court of The VIII Addl.District Judge,Ananthapuramu
O.S. No.21/2023
Between :
Juturu Mallikarjuna Reddy and another
...Plaintiffs
V/S
Y.Narahari Murthy & 7orther
...Defendants
Notice to Defendent No.7
To:
K.Lakshmidevi W/o Naga Setty, R/o D.No:6-214, NGO Colony, Kadapa District.

పై దావాలో లో 7వ ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు వారు 04/01/2024 వ తేది ఉదయం 10:30 గంలకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఖుద్దున గాని వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మాణము చేయబడును.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
అల్లు నారాయణప్ప, అడ్వకేట్,
అనంతపురం, సెల్:9908616177

నేడు సమన్వయ కమిటీ సమావేశం

ప్రజాశక్తి -ములకలచెరువు

మండలంలో మంగళ వారం నిర్వహించే తెలుగు దేశం పార్టీ సమన్వయ సమావేశాన్ని జయప్రదం చేయాలని టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ద అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో మధ్యాహ్నం మూడు గంటలకు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి శంకర్ యాదవ్ పాల్గొం టారన్నాని తెలిపారు.

గోడౌన్ల ఏర్పాటు కలేనా..!



నక్కలదిన్నె వద్ద దాత ఇచ్చిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని 15 సచివాలయాల పరిధిలో మల్టీపర్పస్ ఫెసిలిటీ గోడౌన్‌లను ఏర్పాటు చేసేందుకు రెండేళ్ల క్రితం స్థల పరిశీలన చేప ట్టారు. ప్రతి సచివాలయ పరిధిలో రైతులు పండించిన ధాన్యంతోపాటు ఎరు వులు, ఇతర సామగ్రి నిల్వ ఉంచేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. వీటి ఏర్పాటుకు ఎకరాలోపు స్థలాలను గుర్తించాలని నిబంధనలున్నాయి. ఈ మేరకు సోమాపురం, వెదురూరు సచివాలయాల పరిధిలో మాత్రమే 50 సెంట్ల స్థలాన్ని గుర్తించారు. అన్నవరం, బద్రిపల్లె, చాపాడు, లక్ష్మీపేట, ఎన్. ఓబాయపల్లి, చిన్న గురువలూరు, అల్లాడుపల్లె, పెద్ద గురువలూరు, అయ్య వారిపల్లె, చియ్యపాడు, ఖాదర్‌పల్లె గ్రామాల్లో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేక దాతలను స్థలాలివ్వాలని అడిగి ఆ తర్వాత వాటి గురించి వదిలేశారు. ఎన్.ఓబాయపల్లె గ్రామంలో దాతలు ముందుకు వచ్చి స్థలాన్ని ఇచ్చినప్పటికీ పనులు ప్రారంభించలేదు. అలాగే మండల పరిధిలోని 43 గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు 0.35 సెంట్ల స్థలాన్ని పరిశీలించి, వాటి నిర్మాణం కూడా గాలికి వదిలేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రతి పాదనలన్నీ ఆచరణకు నోచుకోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. సచివాలయాల పరిధిలో డిజిటల్ లైబ్రరీ కూడా కేవలం పల్లవోలు గ్రా మంలో మాత్రమే నిర్మాణం చేపట్టారు. మిగిలిన గ్రామాల్లో వాటి ఊసేలేదు. నక్కలదిన్నె గ్రామం వద్ద గోడౌన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గ్రామా నికి చెందిన సోముల మహేశ్వర్‌రెడ్డి ఇచ్చినప్పటికీ నిర్మాణ పనులు చేపట్ట లేదు. ఆ స్థలాన్ని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి కూడా పరిశీ లించారు. వెం టనే నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ పనులను ప్రారంభించడంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు.

సొమ్మొకరిది.. సోకొకరిది అన్నట్లుంది జగన్ వైఖరి

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

సొమ్మొకరిది.. సోకొకడిది అన్నట్లుంది సిఎం జగన్ వైఖరి అని సోకు ఒక్కడిది అన్నట్లుంది జగన్ వైఖరి అని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధిలో సింహభాగం కాంగ్రెస్ పాలనలో జరిగిందన్నారు. జెఎన్‌టియు, ట్రిపుల్‌ఐటి, అంతర్జాతీయ పరిశోధన కేంద్రం, శిల్పారామం, భూగర్భ డ్రయినేజీ, రింగు రోడ్డు, పులివెందుల-కడప నాలుగు వరుసల రోడ్లు, ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, పైడిపాళెం రిజర్వాయర్, లింగాల కెనాల్, గండికోట, సిబిఆర్ ఎత్తిపోతల పథకంతోపాటు పలు అభివృద్ధి పనులు కాంగ్రెస్ పాలనలో జరిగాయన్నారు. వీటిని జగన్ తన ఖాతాలో వేసుకోవడం శోచనీ యమన్నారు. జగన్ పాలనలో పులివెందుల ప్రజలకు రక్షణ కరువైందని ఆరోపించారు. వివేకానందరెడ్డి హత్య జరిగి నాలుగేళ్లయినా ఇంత వరకు పురోగతి లేదని విమర్శించారు. సిఎం జగన్ కుటుంబ సభ్యులకే రక్షణ లేదన్నారు. నియోజక వర్గంలో మద్యం, జూదం వంటి అసాంఘిక కార్యకలా పాలు జోరుగా జరుగుతున్నట్లు చెప్పారు. పులివెందుల అసాంఘిక కార్యకలా పాలకు అడ్డాగా మారిందన్నారు. జగన్ పాలనలో ట్రిపుల్‌ఐటి నిధుల్లేక వెలవెలబోతున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రధానమైన వేంపల్లె-రాయచోటి రోడ్డు ప్రయాణికులకు భూలోకంలో యమలోకం చూపిస్తోందన్నారు. పులివెందులలో జగనన్న కాలనీలో 7073 గృహాలు మంజూరు కాగా 5 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకోవద్దని సిఎం జగన్‌కు తులసిరెడ్డి సూచించారు.

వైసిపి పాలనలోనే బలిజలకు సముచిత స్థానం

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలనలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బలిజలకు సముచిత స్థానం కల్పించినట్లు రాయల్ కాపునాడు యవజన సంఘం ఉపాధ్యక్షుడు కావలి కృష్ణతేజ అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీగా రామచంద్రయ్యకు, అడా చైర్మన్‌గా సింగాసాని గురుమోహన్‌కు పదవులిచ్చి బలిజలకు గౌరవాన్ని కల్పించారన్నారు. మైదుకూరులో మున్సిపల్ చైర్మన్‌పై తీవ్ర పోటీ ఉన్నప్పటికీ బలిజ కులస్థుడైన మాచునూరు చంద్రకు చైర్మన్‌గా అవకాశం కల్పించినట్లు చెప్పారు. అనాదిగా వస్తున్న గండి దేవస్థానం చైర్మన్‌గా కూడా బలిజ కులస్తులకే అవకాశం కల్పించినట్లు చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలో మేజర్ పంచాయతీ అయిన వేంపల్లె పంచాయతీ సర్పంచ్‌గా బలిజలకే ఇచ్చినట్లు చెప్పారు. వైసిపి ప్రతిసారి అవకాశం ఇచ్చి సముచిత స్థానం కల్పించారని ఆయన వివరించారు. బలిజ సంఘం సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరం చేస్తున్నట్లు చెప్పారు. కడప బలిజ సంఘం నాయకులుగా చెప్పుకునే వారు గతంలో మీ ద్వారా బలిజలకు ఎలాంటి పదవులైన ఇప్పించారా అని కృష్ణతేజ కడప బలిజ సంఘం నాయకులకు సూటిగా ప్రశ్నించారు. తాము మాత్రం గర్వంగా చెప్పుకొంటామని తెలిపారు. చాలా సమస్యలను వైసిపి ప్రభుత్వ పాలనలో పరిష్కారం చేసినట్లు చెప్పారు. టిడిపి వారి ఉచ్చులో పడి మత విద్వేషాలతో పబ్బం గడుపు కోవాలంటే ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బలిజలకు సముచిత స్థానం కల్పిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని అవమా నపరిచడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. విలేకరుల సమావేశంలో రాయల్ కాపునాడు సంఘం అధ్యక్షుడు వీరాంజనేయులు, వేంపల్లె బలిజ సంఘం అధ్యక్షుడు కటిక చంద్రశేఖర్, కావలి హరినాథ్, వెంకటేశ్వర్లు, రాయల్ కాపునాడు మహిళ అధ్యక్షురాలు సంగా హేమలత, రామ్మోహన్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కావలి కృష్ణతేజ, నాయకులు

బెల్ట్ షాపులకు నిలయం.. ప్రొద్దుటూరు వాణిజ్య కేంద్రం

ఎక్కడపడితే అక్కడ తాగుతున్న మద్యంబాబులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రముఖ వాణిజ్య కేంద్రమైన ప్రొద్దుటూరు బెల్ట్ షాపు లకు నిలయంగా మారింది. బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ దర్శన మిస్తు న్నాయి. ఈ వ్యాపారం ఒక కుటీర పరిశ్రమగా తయారైందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. వీధుల్లో మరీ ముఖ్యంగా చిన్నచిన్న సందుల్లో బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. ఫలితంగా గృహిణులు తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు. తెల్లారి లేచిన దగ్గర్నుంచి వీధుల్లో మందుబాబులు దర్శన మిస్తు న్నారు. వీరిని చూసి గృహిణులు మొహం అసహ్యం చుకుంటున్నారు. తెల్ల వారుజామునే కల్లాపు చల్లి, ముగ్గులేసేందుకు గడప దగ్గరికి వెళితే మందు బాబులే దర్శనమిస్తున్నారని వారు వాపోతున్నారు. వీరి ఆగడాలు భరించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొద్దున్నే లేచి భగవన్నామ స్మరణతో రోజును ప్రారంభించలేకున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరి వల్ల ఆధ్యాత్మిక చింతన కరువైందని పేర్కొం టున్నారు. ఆకుకూరలు, ఇంటి వస్తువులు తెచ్చుకునేందుకు బయటకు వెళ్లాలంటే ఆందోళన చెందాల్సి వస్తుందన్నారు. మందుబాబుల వికృత చేష్టలతో ప్రశాంత వాతావరణం కరువైందని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఫోన్‌లో ఎస్ఐ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాడవాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రార్థనలో పాల్గొన్న భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

నియోజకవర్గ స్థాయిలో ప్రజలు సంతోషంగా ఉండాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి ఆకాంక్షించారు. మున్సిపాలిటీ పరిధి టౌన్ చర్చిలో సోమవారం క్రైస్తవులతో కలిసి ఆయన క్రిస్మస్ వేడుకలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి ఏసుక్రీస్తు ఇచ్చిన శాంతి సందేశంలో ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడవడానికి, తద్వారా మన జీవితాన్ని మంచి నడవడికతో సాగించడానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చెప్పిన జీవిత సత్యాలను పాటించాలన్నారు. అనంతరం టౌన్ చర్చిలో ప్రార్థనలకు వచ్చిన ప్రజలను పేరు పేరున పలకరిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో భూపేష్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని టౌన్ చర్చి పాస్టర్ ప్రార్థనలు చేశారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పార్టీ క్రైస్తవులు, ప్రజలు పాల్గొన్నారు.

ముద్దనూరు : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని చర్చిలలో సోమవారం క్రైస్తవులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సిఎస్ఐ, ఎస్పీజీ(సిఎస్ఐ) ఆర్‌సిఎం, హెబ్రోను, మన్నా, హొసన్నా ప్రార్థనా మందిరాల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఎల్ఎమ్ కాంపౌండ్‌లోని సిఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ దేవసహాయం, నాలుగు రోడ్ల రహదారిలోని ఎస్పీజీ (సిఎస్ఐ)చర్చిలో పాస్టర్ రెవరెండ్ సంతోష్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రిస్మస్ పర్వదినం గురించి వివరించారు. ఏసుక్రీస్తు నడచిన మార్గం, చేసిన భోదనలు తెలిపారు.చిన్నారుల నృత్యాలు అలరించాయి. చిన్నారులు, మహిళలు, యువతకు కబడ్డీ, బాల్ బ్యాట్మింటన్, రన్నింగ్, లాంగ్‌జంప్, మ్యూజికల్ ఛైర్స్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

కృపా కాలనీలో క్రిస్మస్ వేడుకలు

కడప : కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ గార్ల ఆధ్వర్యంలో సోమవారం క్రీస్తు జన్మదిన వేడుకలు అన్ని మతాలవారు వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసిపి బిసి విభాగం అధ్యక్షులు, డివిజన్ ఇన్‌ఛార్జి బంగారు నాగయ్యయాదవ్, కృష్ణస్వామి, బేడ బుడగ జగం జిల్లా నాయకులు డి.శ్రీరాములు, సమాజ సేవకుడు ఖాజా హుసేన్ హాజరై సర్వ మతాలకు నిలయం కడప అని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో విశ్వాసులు పి.రవితేజ, యస్.విమల, శ్రావణి, సమాధానమ్మ, శాంతిరాజు పాల్గొన్నారు. **చాపాడు :** మండల పరిధిలోని అన్ని చర్చిలలో సోమవారం క్రిస్మస్ వేడు కలను క్రిస్టియన్‌లు ఘనంగా నిర్వహించారు. పల్లవోలు, చాపాడు, చియ్య పాడు, మడూరు, అన్నవరం, గుంత చియ్యపాడు, అల్లాడుపల్లె, కేతవరం, మొర్రాయపల్లి, చిన్న గురువలూరు, అనంతపురం, వెదురూరు, రాజుపాలెం, అయ్యవారిపల్లి గ్రామాల్లో చర్చిలను ప్రత్యేకంగా అలం కరించారు. బద్రిపల్లెలో నూతన చర్చి నిర్మాణానికి ఏర్పట్లు జరుగు తుండడంతో గుడారాలు ఏర్పాటు చేసి పండగను నిర్వహించారు. పాస్టర్లు, మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలలో క్రైస్తవుల పిలుపు మేరకు కేకులను కట్ చేసి పలువురు నాయకులు సంబరాల్లో పాల్గొన్నారు. గుంత చియ్యపాడులో మాజీ ఎంపీటీసీ చర్చిలో కేక్ కట్ చేశారు. ఎంపిపి లక్షుమయ్య, జెడ్పిటిసి రాజి, తహరశీల్దార్ యామిని, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఎస్ఐ మైనుద్దీన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

గుంత చియ్యపాడు చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎంపిటిసి మహేష్

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న హెల్త్ క్లినిక్ భవనం

రేపు మడూరులో ప్రభుత్వ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని మడూరులో నూతనంగా నిర్మించిన సచి వాల యం, ఆర్‌బికె, హెల్త్ క్లినిక్ భవనాలను బుధవారం ప్రారంభిస్తున్నట్లు ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి తెలిపారు. సచివాలయ భవనం రూ.40 లక్షలు, వైయ స్సార్ హెల్త్ క్లినిక్ రూ.20.80 లక్షలు, ఆర్‌బికెకు రూ.21.80 వెచ్చించి నిర్మిం చారు. ప్రారంభోత్సవానికి మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, కలెక్టర్ విజయ్ రామరాజు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. నూతన భవనాలు ప్రారం భిస్తే ప్రజలకు అందుబాటులోకి వచ్చి సౌకర్యవంతగా ఉంటుందని పేర్కొ న్నారు.

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని శిల్పారామంలో విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టి ట్యూట్ నాగార్జున ఇంగ్లిష్ మీడియం పాఠశాల వారి చిన్నరులు చిట్టి డ్యాన్స్ మాష్టర్ ఆధ్వర్యంలో చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం సాయంత్రం చిన్నారులు నృత్యాలు ఆకట్టు కున్నాయ. కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణలో భక్తులు

కాశినాయన ఆరాధనోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని పత్తూరు వద్ద కాశి నాయన 27వ ఆరాధనోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామికి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. బండలాగుడు పోటీలను ఏర్పాటు చేయడంతోపాటు భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. చెక్కభజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వర్తమానంలో ఒడిదుడుకులు, భవిష్యత్తు ఆశాజనకంగా ఉన్నప్ప టికీ గత జ్ఞాపకాలే ఘనమని సోమవారం నిర్వహించిన పూర్వపు విద్యార్థులు ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో పేర్కొన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర ముందస్తు వేడుకల్లో భాగంగా సోమవారం 1991-92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు స్థానిక పాల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో చిన్ననాటి స్నేహానికి చిరునామాగా నిలిచారు. పూర్వపు విద్యా ర్థులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగిపోయారు. చిన్ననాటి కబుర్లు, ఆనాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఆత్మీయ సమ్మేళనాలు ఎంత ఎక్కువగా నిర్వహించుకుంటే అంత మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను స్మరించుకుంటూ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుసుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు ఆత్మీయత అనురాగాలతో తినిపించుకున్నారు.

సంక్షేమం కోసం కృషి చేయాలి

పద్మశాలీయ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- కడప అర్బన్

ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పద్మశాలీయ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మద్రాసు రోడ్డు చిన్నచౌకు పద్మశాలీయ భవన్‌లో పద్మశాలీయ ఉద్యోగ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024 నూతన సంవత్సర వార్షిక క్యాలెం డర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సంఘ కార్యకలాపాల గురించి, భవిషత్ కార్యాచరణ గురించి మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమా జంలో సేవలు అందిస్తూ, సంఘం సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. సంఘం ద్వారా నడుస్తున్న ఉచిత పరిణయ వేదిక, ఉద్యోగ సమాచారం అంద రికి ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్య అతిథి, సంఘం గౌరవ అధ్యక్షులు ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాజుల రవీంద్రనాథ్ మాట్లాడుతూ సంఘం ప్రతి ఉద్యోగికీ వృత్తిరీత్యా ఎదురయ్యే సమస్యలలో తోడుగా ఉంటుం దన్నారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోము జ్ఞానశంకర్ సంఘం రిటైర్డ్ ఉద్యో గులకు పెన్షన్స్ ఇతర సమస్యలకు సమాధానం ఇస్తుందన్నారు. సెక్రటరీ డాక్టర్ చుప్పల విజయకుమార్ అందరూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సభ్య త్వం తీసుకుని సంఘ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. 2024 నూతన సంవ త్సర కేలండర్ డైరీ ఆవిష్కరణ పద్మశాలీయ సేవా భవన్ అధ్యక్షుడు అవ్వారు సుబ్బరాయుడు, రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ మామిల్ల వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా నిర్వహించారు. మానవతా రాటాల గోపి, ఉచిత పరిణయ వేదిక కన్వీనర్ బీవీ సుబ్బరాయుడు, గునిశెట్టి సాయి,అవ్వారు రమేష్, సంఘ కార్యక లాపాలు ముందు ఇంకా బాగా జరగాలని కోరారు.కోశాధికారి బీ.వీ. కృష్ణయ్య, ఉపాధ్యక్షులు వద్ది మాధవ, సంయుక్త కార్యదర్శి లోకేష్, వద్ది చైతన్య, ఎపిటిఎఫ్ నాయకులు సీవీ ప్రసాద్, డాక్టర్ మామిళ్ళ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.